# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, జూలై 11:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకుని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ పర్షియ్య మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. అనంతరం అర్థ శాస్త్ర అధ్యాపకులు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అధిక జనాభా ఆర్థిక అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తుందని కాబట్టి మానవ వనరులను సరైన విధంగా వాడుకొని మన దేశం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డా. భారత్ ,అకడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ, అధ్యాపకులు సతీష్,అమర్నాథ్, ముకుందాం, మానస, బోధనేతర సిబ్బంది,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.





